క్లుప్తంగా

నియామకం



స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన ఆదిమల్ల చింతల్‌ను నియమిస్తున్నట్లు పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం చింతల్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చింతల్ మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామకం కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పదవిలో నియమించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నాయకులు సీహెచ్.నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశాలకు పదో తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ విభాగాల్లో గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌మోడల్ స్కూల్.కామ్ వెబ్‌సైట్‌లో ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 9247992045, 9908438726లో సంప్రదించాలని ఆయన కోరారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం




జనగామ: పట్టణంలోని నాయిని రోహిత్ స్వామి సహకారంతో శనివారం జిల్లా కేంద్రంలోని రోడ్డుపక్కన అభాగ్యులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన సభ్యుడు సల్ల మహేష్, మద్దెల కార్తిక్, నర్సింగ్, చోటు, హరీష్, నాగరాజ్, మహేష్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

నివాళి



జనగామ: పట్టణంలోని 22వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ చల్లా జనార్దన్ రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వార్డుకు చేరుకొని మృతదేహంపై పుష్పగుచ్ఛం వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట 22వ వార్డు కౌన్సిలర్ బాల్దె కమలమ్మ తదితరులు ఉన్నారు.

పాఠశాలలో ఆకతాయిల వికృత చేష్టలు



పాఠశాలలో ధ్వంసం చేసిన బోరు మోటారు



చిందరవందరగా పడవేసిన పుస్తకాలు

బచ్చన్నపేట: విద్యాబుద్ధులను నేర్చుకునే ప్రభుత్వ పాఠశాలలో పలువురు ఆకతాయిలు పాఠ్యపుస్తకాలను చిందరవందరగా పడవేసి వికృత చేష్టలు చేశారు. మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు పలు అభివృద్ధి పనులను ధ్వంసం చేసి నష్టం కలిగించారు. తరగతి గదుల్లో విద్యార్థుల పుస్తకాలను చించి చిందరవందరగా పడవేశారు. అలాగే పాఠశాల ఆవరణలో ఉన్న బోరు మోటారును ధ్వంసం చేసి బోరు కేసింగ్ పైపును పగులగొట్టారు. అలాగే రాత్రి వేళ మద్యం సేవించి ఖాళీ సీసాలను అక్కడే పడవేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆకతాయిలను పాఠశాల లోపలకు రాకుండా చర్యలను తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



బచ్చన్నపేట: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న విద్యాకర్‌రెడ్డి



దేవరుప్పుల: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద వసతులను కల్పించాలని ఎన్నికల సెక్టోరల్ అధికారి విద్యాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు తాగునీరు, కరెంట్, రాత్రి వేళ నిద్రించేందుకు సదుపాయాలను కల్పించాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే స్త్రీ, పురుష ఓటర్లు వేర్వేరు లైన్లలో వెళ్లేందుకు బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, కారోబార్ శ్రీనివాస్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు విఘాతం కల్పిస్తే చర్యలు

దేవరుప్పుల: దేశపరిపాలన దక్షతకు కీలకమైన పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఎవరు విఘాతం కల్పించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని జనగామ–సూర్యాపేట రహదారితోపాటు నీర్మాలలో ఎస్‌ఎస్‌బీ బెటాలియన్ సిబ్బందితో స్థానిక పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు శాంతియుతంగా కొనసాగేలా ఆయా రాజకీయపార్టీలు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఓటర్లు తమ హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు ఎస్ చెన్నకేశవులు, ప్రసన్నకుమార్, ఏఎస్సై సదానందం, హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్,సదయ్య, కానిస్టేబుల్ యాకుబ్, మసూద్, అశోక్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి



నర్మెట: ప్రచారం చేస్తున్న కిరణ్‌కుమార్ గౌడ్



బచ్చన్నపేట: ఇటుకాలపల్లిలో..

నర్మెట: కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, సీనియర్ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వెల్దండ, డీసీ తండా, మాన్సింగ్ తండా, ఆగాపేట, ఇప్పలగడ్డలలో పార్టీ శ్రేణులతో కలసి శనివారం ఇంటింటి ప్రచారం, బైక్ ర్యాలీలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం రోడ్డుప్రమాదంలో గాయపడిన వెల్దండ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింహులును పరామర్శించిన కిరణ్ కుమార్ రూ. 5 వేల సాయం అందజేశారు. జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, అంజయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని పలు గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో శనివారం నమూనా ఈవీఎంతో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎంపీ ఎన్నికల్లో గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

జనగామ రూరల్: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయం అని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేటలో ఆయన బైక్ ర్యాలీ చేపట్టిన అనంతరం మాట్లాడారు.

‘ప్రజలను దగా చేసిన కాంగ్రెస్‌ను ఓడించాలి’



మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల ముందు చేసిన మహిళలకు నెలకు రూ.2500, పెన్షన్ రూ.4వేలకు పెంపు, పేదింటి ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం తదితర హామీలన్నింటిని విస్మరించి ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ పార్టీని, కడియం శ్రీహరిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక కొత్త గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లా మాట్లాడారు. ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు నమ్మకద్రోహి, అవినీతిపరుడైన కడియం శ్రీహరికి, నిజాయితీ పరుడైన డాక్టర్ సుధీర్‌కు మధ్య పోటీ యని అన్నారు.

నకిలీ దళితుడైన కడియం డీఎన్‌ఏ పరీక్ష చేసుకోవాలి: డాక్టర్ రాజయ్య

కల్తీ కులస్తుడు, నకిలీ దళితుడైన కడియం శ్రీహరి నాలుగు దశాబ్దాలుగా దళితులను దగా చేస్తున్నాడని, డీఎన్‌ఏ పరీక్ష చేసుకుని అతని కులమేమిటో ప్రజలకు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. కడియం రాజకీయ వ్యభిచారియని, బ్లాక్‌మేయిల్ రాజకీయాలు చేస్తూ అతడికి ఎమ్మెల్యే టికెట్, బిడ్డకు ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడని, కేసీఆర్ వద్ద డబ్బుల మూట తెచ్చుకుని పార్టీ మారిన దుర్మార్గుడని విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, నాయకులు తాటికొండ సురేష్, అక్కినపెల్లి బాలరాజు, చల్లా చందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆకుల కుమార్, బంగ్లా శ్రీను, కనకం గణేష్, పొన్నం రంజిత్, గుర్రం శంకర్, శ్రీను, యేసుబాబు, ఒగ్గు రాజు, పసుల రమేష్, ప్రసాద్, అశోక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే ప్రజా సంక్షేమం



రఘునాథపల్లి: బీజేపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ అన్నారు. శనివారం మండలంలోని మండలగూడెంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేణుకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి మోదీ సర్కార్ అధికారంలోకి రానుందన్నారు. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు అఖిల్, నవీన్, రజనీకాంత్, ఉదయ్, సాయిపాల్గొన్నారు.

నష్కల్‌లో..



చిల్పూరు: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా నాయకుడు ఇల్లందుల సుదర్శన్ అన్నారు. మండలంలోని నష్కల్ గ్రామంలో శనివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సుదర్శన్ మాట్లాడారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరారు. ముందుగా వివిధ పార్టీల నుంచి గుంజు రఘుపతి ఆధ్వర్యంలో 40 మంది యువకులు బీజేపీలో చేరారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్‌రెడ్డి, తోట శ్రీనివాస్, కాదుగాయ రమేష్, యావగోని శ్రీనివాస్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి



చిల్పూరు: ప్రచారంలో మాట్లాడుతున్న రాజయ్య



దేవరుప్పుల: కూలీలతో మాట్లాడుతున్న పీఎస్ఆర్



రఘునాథపల్లి: మాట్లాడుతున్న రమేశ్‌యాదవ్

చిల్పూరు: బీఆర్‌ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రాజయ్య కోరారు. మండలంలో పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, చిట్యాల దయాకర్, అరూరి రవిచంద్ర, గుంటి భీములు, రాజన్‌బాబు, శాగ ఆటో శ్రీనివాస్, రంగు రవి, యాకూబ్‌పాషా, వెన్నం మాదవరెడ్డి, బబ్బుల వంశి, గాలి ప్రవీన్, రంగు హరీశ్ ఉన్నారు.

ప్రశ్నించే గొంతుకకు మద్దతు పలకండి

దేవరుప్పుల: తెలంగాణ ప్రాంత సమస్యలతోపాటు ఓరుగల్లు సమగ్రాభివృద్ధి కోసం పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక, ఉద్యమనేత డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌కు మద్దతు పలికి గెలిపించాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి(పీఎస్ఆర్) కోరారు. శనివారం మండలంలోని ధర్మాపురం పరిధి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, బస్వ మల్లేషం, కృష్ణమూర్తి, యాకయ్య, దేవరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి

రఘునాథపల్లి: మాయమాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చి.. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని జాఫర్‌గూడెం, మంగళిబండతండా, ఆంధ్రతండా, పొట్టిగుబ్బటితండా, లక్ష్మితండా, ఇబ్రహీంపూర్‌లో ఆయన పార్టీ నాయకులతో కలిసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మాజీ జెడ్పీటీసీ శారద, నగేష్, రవి, ఈశ్వర్, రాజు, హుస్సేన్, మధు, జోగు శ్రీకాంత్, కొండ అశోక్, జోగు సురేష్, ప్రేమ్, నరేష్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

జఫర్‌గఢ్: వరంగల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీకర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కుమార్, శ్రీధర్, ఉపేందర్, శ్యాం ఉన్నారు.

కోమల్ల బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ‘పల్లా’

రఘునాథపల్లి: కోమల్లలో వరంగల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోసం ప్రచారం చేస్తున్న కార్యకర్తలతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముచ్చటించారు. కోమల్ల గేట్ వద్ద బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ప్రచారం ఎలా ఉంది.. ప్రజల స్పందనపై అడిగి తెలుసుకున్నారు.

బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మాట్లాడుతున్న డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి

జనగామ: జనగామ మండలం యశ్వంతాపూర్ శ్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న బీటెక్ విద్యార్థులకు శనివారం వీడ్కోలు పార్టీ ఇచ్చారు. కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాలతో ఉన్న అనుభవాన్ని గుర్తుకు చేశారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పైచదువుల్లో రాణిస్తూ సమాజం మెచ్చే ఇంజనీర్లుగా నేర్చుకున్న జ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. కాగా, బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులు నృత్యాలతో అలరించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నారు.

కడియం శ్రీహరికి బుద్ధి చెప్పాలి

● బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్



ఉప్పుగల్లులో మాట్లాడుతున్న అరూరి రమేశ్

జఫర్‌గఢ్: రాజకీయ జన్మనిచ్చిన ఎన్టీఆర్‌ను పదవులు ఇచ్చిన చంద్రబాబునాయుడు, కేసీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరికి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల సీటును కబ్జా చేసి మాల మాదిగలకు తీరని అన్యాయం చేసి వ్యక్తి కడియం శ్రీహరి అని అన్నారు. తాను శ్రీహరి వల్లనే కాంట్రాక్టర్‌ను అయ్యానని మాట్లాడటం ఏమాత్రం సరికాదన్నారు. ఆయన రాజకీయాల్లోకి రాకముందే తాను 1991లోనే మొట్ట మొదటి కాంట్రాక్టర్‌నని అన్నారు. గుంటూరుకు చెందిన కడియం కావ్య ఈ ప్రాంత వాసి ఎలా అవుతుందని ప్రశ్నించారు. తాను ఉప్పుగల్లు బిడ్డనని, పక్కా లోకల్ వ్యక్తినని, తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ గోరంట్ల బలరాం, బుర్ర తిరుపతిగౌడ్, గడ్డం రాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు గాదెపాక అయోధ్య, నాయకులు, గాదెపాక చిరంజీవి, శ్రీనివాస్, రాజుతో పాటు పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

‘మోదీని మూడోసారి ప్రధాని చేయండి’



బచ్చన్నపేట: ప్రచారం చేస్తున్న బేజాడి బీరప్ప


బచ్చన్నపేట: దేశాన్ని అభివృద్ధి చేసే బీజేపీని గెలిపించి నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప కోరారు. శనివారం మండలంలోని పోచన్నపేట, బచ్చన్నపేట, చిన్నరామన్‌చర్ల గ్రామాల్లో పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి, నాయకులు కేశయ్య, గద్ద రాజు, బంగారు మహేష్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశప్రగతి

నర్మెట: ప్రధాని మోదీ పాలనలోనే దేశం ప్రగతి సాధించిందని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు శనివారం మండల కేంద్రంతోపాటు ఇప్పలగడ్డల పరిధిలోని ఉపాధిహామీ క్షేత్రాల వద్ద మోడల్ ఈవీఎంలతో ప్రచారాలు నిర్వహించి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యక్షులు ధరావత్ వినోద్, కొన్నె రాజు, బూత్ అధ్యక్షులు ప్రభాకర్, పాతూరి నారాయణ రెడ్డి, శివరాత్రి రవి, కరుణాకర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

● మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న రాజారెడ్డి

రఘునాథపల్లి: ప్రజలకు భారంగా మారిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ నేత సీహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బానాజీపేటలో ఆయన సీపీఐ, కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను పట్టి పీడిస్తుందన్నారు. ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీని ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావ్యను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజాపాలనకు అండగా నిలవండి



దేవరుప్పుల: మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: పూజలు చేస్తున్న నాయకులు



కొడకండ్ల: కావ్యను కలిసి మద్దతు తెలుపుతున్న క్రాంతికుమార్‌గౌడ్ తదితరులు

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రజాపాలనకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని మాధాపురం రెవెన్యూ పరిధి గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ఆరు గ్యారంటీల్లో నాలుగు పథకాలు అమలు చేసిన క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపిస్తే మిగితా వాటితోపాటు ప్రజాసంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి భరోసాగా నిలుస్తుందన్నారు. అనంతరం రంబోజీగూడెంలో బీఆర్‌ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసాచారీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

మండల కేంద్రంలోని బస్‌స్టేజీ కాలనీలో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈదునూరి రామచంద్రారెడ్డి, టి.పాండుకృష్ణ, ఆకుల వెంకటయ్య, పులిగిళ్ల వెంకన్న, తీగల కొండయ్య పాల్గొన్నారు.

‘కడియం కావ్య గెలుపు ఖాయం’

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకులు బేతి జయపాల్‌రెడ్డి, రాపోలు మధుసూధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో వారు శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, వక్కల రాజు, మార్క శ్రీనివాస్, నర్రెంగుల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

కావ్య గెలిస్తే మరింత అభివృద్ధి

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిస్తే ఉమ్మడి వరంగల్ జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీలు పాశం శిరీష సురేష్, ఎన్నకూస కుమార్, ఉమసమ్మయ్య, నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, మామిడాల లింగారెడ్డి, చిర్ర నాగరాజు కండ్లకోలు బాలరాజు, ఏదునూరి రవీందర్, తుత్తురు రాజు, కొయ్యడ సత్తయ్య, అపరాదపు రాజు, రంగు రమేష్, యశ్వంతరెడ్డి పాల్గొన్నారు.

బీసీల మద్దతు కాంగ్రెస్‌కే

కొడకండ్ల: బీసీ కుల గణనకు రాహుల్‌గాంధీ ఇండియా కూటమి అనుకూలంగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి బీసీల మద్దతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గిరగాని క్రాంతికుమార్‌గౌడ్ తెలిపారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను బీసీ నాయకులతో కలిసి మద్దతు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సంఘం కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడం జరిగిందని, బీసీలంతా కావ్యకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

‘మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలి’

స్టేషన్‌ఘన్‌పూర్: దేశంలో మతోన్మాద పాలన సాగిస్తున్న బీజేపీకి మాదిగలు తమఓట్లతో గుణపాఠం చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దండోరా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ వ్యక్తిగత స్వార్థ ప్రయోజ నాల కోసం మాదిగలకు ద్రోహం చేస్తూ మతతత్వ బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ పక్కన చేరాడని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీల వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ నేతలు పదేళ్లలో ఏమి ఒరగబెట్టారని ప్రశ్నించారు. మాదిగలు చైతన్యం కావాలని, ఆత్మగౌరవంగా, రాజ్యాంగం సురక్షితంగా ఉండాలన్నా కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. పేదలు, మాదిగల పక్షపాతి కాంగ్రెస్‌కు అండగా ఉండాలని, పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్య చేతిగుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.